వికారాబాద్: ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న భక్తులు


తాండూరు: సీతారాములకు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి : పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న


పరిగి: రాములవారి మహా శోభాయాత్రలో పాల్గొన్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

అంతా రామమయం

- వైభవంగా సీతారాముల కల్యాణం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, శోభాయాత్రలు
- వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు

కొడంగల్: పట్టణంలో నిర్వహించిన శోభాయాత్ర

తాండూరు, జనవరి 22: జగదానందకారకుడు...శ్రీరాముడి జన్మస్థలంలో అయోధ్య భవ్య మందిర కల నెరవేరిన మధుర క్షణాలను పురస్కరించుకొని సోమవారం తాండూరు నియోజకవర్గంలో శ్రీ సీతారాముల కల్యాణ మమహోత్సవం వైభవంగా జరిగింది. తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్ పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లోని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఊరూవాడల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేశారు. రాములోరి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను భక్తులు టీవీ, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ఈడీల్లో భక్తి, శ్రద్ధలతో తిలకించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు గోశాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొని పూజలు చేశారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్‌తో పాటు పార్టీల నేతలు ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి తలపించేలా భక్తులు పటాకులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు.


బొంరాస్‌పేట: అయోధ్య కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌పై తిలకిస్తున్న ప్రజలు

వికారాబాద్: నియోజకవర్గంలోని వికారాబాద్, మోమిన్‌పేట, ధారూరు, మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి, నవాబుపేట మండలాల్లో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, రాము భక్తులు సోమ వారం పూజలు చేశారు. శ్రీ రామ మందిరంలో, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు బాల రాముడి వేషధారణతో బాల రామాయణ నాటికను ప్రదర్శించారు. శ్రీరాముడి పాటలకు చిన్నారులు నృత్యాలు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీరామ మందిరం, హనుమాన్ దేవాలయాల్లో జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రమేశ్ దంపతులు బలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. పట్టణంలోని పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

కొడంగల్ : సీతారాముల కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

వికారాబాద్: ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రమేశ్

కొడంగల్: పట్టణంలో శ్రీరామభక్తులు శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో రాముడి, సీత, లక్ష్మణుల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాయం నుంచి అభయాంజనేయస్వామి దేవాలయం వరకు విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా శ్రీరాముడికి భక్తులు మంగళ హారతులు అందించి స్వాగతం పలికారు. అభయాంజ నేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మండలంలోని గౌతాపూర్, మిట్టబాసుపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ రాజప్ప, నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వసంత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఉమాశంకర్,వీరేందర్‌రెడ్డి ఉన్నారు.

బొంరాస్‌పేట: మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర భక్త సమాజంలో హోమం నిర్వహించారు. శ్రీరాముడి చిత్రపటానికి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించి పూజలు చేశారు.


తాండూరు: వేడుకలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్

గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీరామ మందిరానికి నిధుల సేకర ణను ప్రారంభించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠాపన ఉత్సవాన్ని తిలకించడానికి ఎల్ఈడీ టీవీని ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠ అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో శోభాయాత్రను నిర్వహించారు.

తాండూరు: శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

అందరికీ ఆదర్శం శ్రీరాముడు : ఎంపీ రంజిత్‌రెడ్డి

పరిగిలో గుర్రపు బగ్గీపై శ్రీ రాముడి విగ్రహం ఊరేగింపు

పరిగిలో వైభవంగా మహా శోభాయాత్ర

పరిగి, జనవరి 22: అందరికీ ఆదర్శమూర్తి శ్రీరాముడని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీ బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం పరిగిలో నిర్వహించిన మహా శోభాయాత్రలో పాల్గొన్న ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ 500 సంవత్సరాల కల సాకారమైందని, ఎంతోమంది త్యాగాలు, అంకితభావంతో పనిచేయడం వల్ల అయోధ్యలో రామభక్తుల కోరిక మేరకు బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిందన్నారు. రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. రాముడు పురుషోత్తముడు, రామరాజ్యం ఉన్నంత కాలం ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. అందువల్లే రామరాజ్యం కావాలని అంటుంటారని, ఆ కాలంలో వలె ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనేది ఉద్దేశమని తెలిపారు. బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను భారతదేశంతోపాటు ఇతర దేశాల వారు సైతం వీక్షించారన్నారు. మన సంస్కృతీ, సంప్రదాయాలను కొనసాగిస్తూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ప్రజలందరి పండుగగా అభివర్ణించారు. రాముడు అన్ని యుగాలకు ఎంతో ఆదర్శమూర్తిగా నిలుస్తున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ రామ నామం చాలా గొప్పదని, భగవన్నామ స్మరణతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంతో ప్రజలలో భక్తిభావం మరింత పెరిగిందన్నారు. అయోధ్యలో శ్రీ బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం పరిగిలో శ్రీ రాములవారి మహా శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ముందుగా శ్రీ రాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా శోభాయాత్ర ప్రారంభించారు. పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహం, గంజ్‌రోడ్డు, అంబేద్కర్ విగ్రహం, బస్టాండ్, బహార్‌పేట్, కొడంగల్ క్రాస్‌రోడ్డుల మీదుగా మహా శోభాయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. అనంతరం కరసేవలో పాల్గొన్న వారిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులైన ఎంపి జి.రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిలు సన్మానించారు. పుణెకు చెందిన బ్యాండ్ ట్రూప్ ప్రత్యేక ప్రదర్శన సైతం ఆకట్టుకుంది. మహా శోభాయాత్రలో ఆంజనేయుడు, జాంబవంతుడు, ఇతర వేషధారణలతో పాల్గొన్న వారు సైతం ఎంతో ఆకట్టుకున్నారు. మహా శోభయాత్రకు బీఆర్ఎస్ నాయకులు కాసాని వీరేశ్ రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ నాయకులు కాసాని వీరేశ్, కొప్పుల అనిల్‌రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్, మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, వక్త భాస్కరయోగి, వివిధ పార్టీల నాయకులు ఎస్‌వీ బాబయ్య, ఎ.సురేందర్, కె.భాస్కర్‌గుప్త, కె.రఘుమోహన్‌రెడ్డి, బి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఎస్.భాస్కర్, లాల్‌క్రిష్ణప్రసాద్, హన్మంతు, పాలాది శ్రీనివాస్, పరుశురాంరెడ్డి, పెంటయ్యగుప్తా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ మండలాల పరిధిలోని పలు గ్రామాలలో శ్రీ రాముల వారి శోభాయాత్ర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనేక గ్రామాలలోని శ్రీ రాములవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. పలు గ్రామాలలో ఎడ్లబండ్లపై స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేకంగా భజనలు జరిపారు. కులకచర్ల మండలంలో జడ్పీటీసీ రాందాస్‌నాయక్, నాయకులు ప్రహ్లాదరావు, పీరంపల్లి రాజు, దోమ మండలంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ బి.లక్ష్మయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరిగిలో చిన్నారుల నృత్య ప్రదర్శన


దోమ మండలంలోని ఐనాపూర్‌లో శ్రీరాముడికి పూజలు చేస్తున్న గ్రామస్తులు

పూడూరు మండలంలోని సోమన్‌గుర్తి ఆలయంలో భజన చేస్తున్న భక్తులు

M.Y LAW FIRM & ASSOCIATES
One Stop For All Legal Solutions..!
IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE: VIKARABAD
DISTRICT AT: TANDUR
I.□.N□. 721 OF 2023
IN
O.S.NO. 33 OF 2021
Between:
Kumari Nadiminti Priya & others ..Petitioners/Plaintiffs
And
Smt. Nadiminti Ashamma & others ..Respondents/Defendants
To,
Nayeem Akthar, S/o. Md **Shabbir**, Aged about 49 yrs, Occ: Agriculture, R/o H.No.2-2-175/1, Saipur, Tandur Muncipal, Vikarabad district... ..Proposed Respondent No.7
NOTICE
Please take notice that the above suit has filed by the plaintiffs for Suit for Partition and separate possession before the above Hon'ble court, meanwhile the plaintiffs filed implead petition through above I.A, to implead above said person as proposed Respondent No.07. the Hon'ble court ordered substitute of notices against you through this paper Publication, may appear before the above Hon'ble court and the above suit posted on 09/02/2024 at 10:30 AM for your Appearance. If fail to appear on the above said date and time the matter will be decided as per law. Ordered on 10-01-2024.
(BY ORDER OF THE COURT)
M. Y LAW FIRM & ASSOCIATES
M.YADAIAH GOUD, M.RAMA KRISHNA GOUD
Advocates
Office at Flat No.201, J D Residency, Brundavanam Township, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telanagana State, Pin-501218, Cell:09963632535

M.Y LAW FIRM & ASSOCIATES
One Stop For All Legal Solutions..!
IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE: VIKARABAD
DISTRICT AT: TANDUR
I.□.N□. 12 OF 2024
IN
O.S.NO. 33 OF 2021
Between:
Kumari Nadiminti Priya & others ..Petitioners/Plaintiffs
And
Smt. Nadiminti Ashamma & others ..Respondents/Defendants
To,
Nadiminti Ashok, S/o. **Nadiminti Pedda Pakiraiah goud,** Aged about 38 yrs, Occ:Reporter, R/o H.No.1-14/1, Angadi Raichur Village, Kodangal Mandal, Vikarabad district. ..Proposed Respondent No.6
NOTICE
Please take notice that the above suit has filed by the plaintiffs for Suit for Partition and separate possession before the above Hon'ble court, meanwhile the plaintiffs filed implead petition through above I.A, to implead above said person as proposed Respondent No.06. the Hon'ble court ordered substitute of notices against you through this paper Publication, may appear before the above Hon'ble court and the above suit posted on 09/02/2024 at 10:30 AM for your Appearance. If fail to appear on the above said date and time the matter will be decided as per law. Ordered on 10-01-2024.
(BY ORDER OF THE COURT)
M. Y LAW FIRM & ASSOCIATES
M.YADAIAH GOUD, M.RAMA KRISHNA GOUD
Advocates
Office at Flat No.201, J D Residency, Brundavanam Township, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telanagana State, Pin-501218, Cell:09963632535

కరెంట్ షాక్‌తో రైతు మృతి

దోమ, జనవరి 22 : కరెంట్ షాక్‌తో ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన దోమ మండలంలోని గుండాల గ్రామంలో సోమవారం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గుండాల గ్రామానికి చెందిన రైతు కుక్కలి నర్సింహులు (48) ఎప్పటిలాగే తన పొలంలో బోరు మోటరు ఆన్‌చేసేందుకు వెళ్లాడు. ఉదయం 9.20 గంటలకు మోటర్ ఆన్ చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ రావడంతో వెనక్కి పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకునేలోపే నర్సింహులు మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యుత్ శాఖ అధికారులు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని ఆయన కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు జగత్‌రెడ్డి నర్సింహులు కుటుంబ సభ్యులకు అంత్య క్రియల నిమిత్తం రూ. ఐదు వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కులకచర్ల, జనవరి 22: కులకచర్ల గ్రామానికి చెందిన గుడాల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామానికి చెందిన స్ఫూర్తి యువజన సంఘం సభ్యులు 17వేల రూపాయలు మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు తలారి విజయ్‌కుమార్, మాల సత్యం, మల్లెల మహేశ్, గొల్ల ఆంజనేయులు, శ్రీనివాస్, చాపల తిరుపతి, మాల వెంకటమ్మ, ఊరడి మైపాల్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. గ్యాస్ కొరత లేదు

వికారాబాద్, జనవరి 22 : గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. సోమవారం స్థానిక అంబిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీజీఎంతో మాట్లాడినట్లు తెలిపారు. కొన్ని కారణాలతో ఏర్పడిన సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

ఆయిల్ కంపెనీ నుం చి 1,240 హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లను తెప్పించి పంపిణీ చేశామన్నారు. మరో 1000 సిలిండర్లు రానున్నట్లు తెలిపారు. బుకిం గ్ ప్రకారం యథావిధిగా వినియోగదారులకు సిలిండర్లు ఇంటి వద్దకే డెలివరీ చేస్తున్నారని, గ్యాస్ గోదాం వద్దకు ఎవరూ రావద్దని తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ఉన్నారు.


గ్యాస్ గోదాంను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

క్షతగాత్రుడి చికిత్సకు ఆర్థికసాయం

కులకచర్ల, జనవరి 22 : భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలైన వ్యక్తికి చికిత్స నిమిత్తం గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించిన ఘటన మండల పరిధిలోని రాంపూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన పళ్ల బచ్చన్న హైదరాబాద్‌లో భవన నిర్మాణ పనులకు వెళ్లి భవనం నుంచి జారి పడి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన చికిత్స నిమిత్తం పలువురు గ్రామస్తులు ముందుకొచ్చి సోమవారం రూ.65,500 క్షతగాత్రుడికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజులాగోపాల్, రఘు, తిరుపతయ్య, లక్ష్మయ్య, చెన్నప్ప, కృష్ణయ్య, రాములు, సుదర్శన్‌కుమార్, వెంకటయ్య, నాగేశ్, శేఖర్, చెక్కల కృష్ణయ్య, రవి, బిచ్చన్న, గోపాల్, నర్సింహులు, గోపాల్, చాకలి నర్సింహులు, వాసు, పల్ల నర్సింహులు, మల్లేశ్ పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధి కృషి : ఎమ్మెల్యే

పరిగి, జనవరి 22 గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి మండలం తొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోముల గీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు నేడు స్లాట్ బుక్ చేసుకోవాలి

కులకచర్ల, జనవరి 22 : సదరం క్యాంపునకు వెళ్లేందుకు అర్హులు మంగళవారం స్లాట్ బుక్ చేసుకోవాలని సీహెచ్‌వో చంద్రప్రకాశ్, ఏపీఎం శోభ తెలిపారు. 23వ తేదీ 12గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నెల 24, 30, 31 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే క్యాంపులకు వెళ్లేందుకు అంగవైకల్యం, బుద్ధిమాంధ్యం, చెవుడు, మూగ సమస్యలు ఉన్నవారు హాజరు కావాలని అన్నారు. ఈ నెల 27, 30వ తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహించే క్యాంపునకు దివ్యాంగులు, అంధులు హాజరుకావాలని తెలిపారు.గతంలో సర్టిఫికెట్ పొంది, సర్టిఫికెట్ కాలపరిమితి అయిపోయినవారితో పాటు కొత్తవారు కూడా స్లాట్ బుక్ చేసుకోవాలని సీహెచ్‌వో చంద్రప్రకాశ్, ఏపీఎం శోభ తెలిపారు.

ఎస్ఎంసీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్

పెద్దేముల్, జనవరి 22 : మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ నెల 29న పాఠశాల యాజమాన్య కమిటీల (ఎస్ఎంసీ) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఎంసీ ఎన్నికలపై ఆయా పాఠశాలల హెచ్ఎంలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29న అన్ని పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలను నియమ నిబంధనల ప్రకారం, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించే బాధ్యత మీదే అన్నారు. మండలంలో 11 జెడ్పీహెచ్ఎస్, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 45 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా, ఎన్నికలను వాయిదా పడకుండా సజావుగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప, జీహెచ్ఎం నర్సింగ్ రావు, ఇన్‌చార్జి హెచ్ఎం శంకర్, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాండురంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం

పెద్దేముల్, జనవరి 22 : మండల కేంద్రంలో గ్రామానికి చెందిన తాండూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మా జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక విరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో గణపతి హోమాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల సాక్షిగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

దౌల్తాబాద్ ఎస్ఐగా శ్రీశైలం

దౌల్తాబాద్, జనవరి 22: దౌల్తాబాద్ మండల పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా శ్రీశైలంను నియమించినట్లు సీఐ రాములు తెలిపారు.ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రమేశ్ కుమార్ వికారాబాద్‌కు బదిలీ అయ్యారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ Pril. జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో, షాద్‌నగర్
O.S.No.85 OF 2023
గట్టుపల్లి ప్రసన్న మరియు ఇతరులు ... వాదులు
మరియు
తహసీల్దార్ మరియు ఇతరులు ... ప్రతివాదులు
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది యేమనగా శ్రీమతి గట్టుపల్లి ప్రసన్న మరియు ఇతరులు వారసత్వం సర్టిఫికేట్ కావాలి అని పైన సూచించిన కోర్టులో దావా వేసినారు. కావున ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నయెడల తేది:01-02-2024 న ఉ॥ 10:30 ని॥లకు పైన కోర్టులో మీరు గాని, మీ తరపున న్యాయవాది కాని హాజరుకాగలరు. లేని యెడల ఏక పక్ష నిర్ణయం తీసుకొనబడును.
"BY COURT ORDER"
పాతపల్లి కృష్ణారెడ్డి, జి.సుమతి, అడ్వకేట్స్
ఇం.నెం.13-191/1, సావర్కర్ (క్రిష్టయన్) కాలని, షాద్‌నగర్ - 509216, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
సెల్: 9848346234, 9440791703.